విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 6, జూన్ 2024

కారు ఢీకొని విద్యార్థి మృతి...

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : పట్టణ సమీపంలోని పై తోట వద్ద బుధవారం రాత్రి 8 గంటల సమయం లో కారు ఢీకొని విద్యార్థి మంజు(12) మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాలు మేరకు.. గుమ్మగట్ట మండలంలోని చౌలూరు గ్రామానికి చెందిన రామాంజనేయుల కుమారుడు తమ బంధువులు ఇంటికి వచ్చి ఆడుకుంటుండగా మొలక మ్మూరు నుండి రాయదుర్గం వైపు వస్తున్న కారు విద్యార్థిని ఒక్కసారిగా ఢీకొట్టింది. విద్యార్థి తీవ్ర గాయాలతో కింద పడిపోయాడు. స్థానికులు గమనించి వెంటనే రాయదుర్గం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డిపై విచారణ చేపట్టాలి

హయ్యర్ ఎడ్యుకేషన్‌లో అడ్డగోలుగా ఒప్పందాలు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమ చంద్రా రెడ్డిపైన విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ..ఉన్నత విద్యా మండలి చైర్మన్గా విధులు నిర్వర్తిస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెంది విద్యార్థుల జీవితాలు నాశనం కావడానికి ప్రధాన కారకుడు అయ్యారని మండిపడ్డారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో తను ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని విద్యార్థుల జీవితాలు నాశనం చేశారు.ఊరు పేరు లేని కంపెనీలతో ఇంటర్ షిప్ ఒప్పందాలు చేసుకొని వారికి భారీగా నిధులు సమర్పించారు పేర్కొన్నారు .ఇంజనీరింగ్ విద్యార్థు లకు నైపుణ్య శిక్షణ పేరుతో హైదరాబాద్కు చెందిన కంపెనీతో 50 లక్షలకు ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ఎటువంటి శిక్షణ ఇవ్వలేదు కానీ వారికి బిల్లులు చెల్లించారని మండిపడ్డారు అనంతపురంలో బిల్లులు ప్రింటింగ్ చేయించి మాన్యువల్‌గా ఎడాపెడా బిల్లులు రాసుకొని డబ్బులు తీసుకున్నారు.తాను తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలతో విద్యార్థులకు తీవ్ర నష్టం చేశారు. సింగిల్ మేజర్ డిగ్రీ విధానాన్ని ప్రవేశపెట్టి డిగ్రీ విద్యను అస్తవ్యస్తం చేశారు.అర్హతలు లేని వారిని వీసీలుగా నియమించడంలో బోర్డ్ కార్యదర్శి లేకున్నా బోర్డులో కీలక నిర్ణయాలు తీసుకోవడంలో హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ చంద్ర రెడ్డి కీలకంగా వ్యవహరించి ఉన్నత విద్యా మండలిని భ్రష్టు పట్టించారని తెలిపారు. యూనివర్సిటీల విద్యార్థుల సమస్యల కోసం విసి పైన కంప్లైంట్ పెడితే కనీసం వారి పైన విచారణ కూడా జరపకుండా వారికి వెన్నుదండలుగా ఉంటూ పలన విద్యార్థులు మీ పైన కంప్లైంట్ చేశారని వారికి సమాచారం అందిస్తూ ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా కాకుండా పోస్ట్మాన్ గా విధులు నిర్వర్తించారని తెలిపారు. నిన్నటి రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫలితాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో అక్రమ పద్ధతులలో కొన్ని కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని ఫైల్ లో మొత్తం చించి వేసి మెడికల్ లీవ్ పెట్టి వెళ్లిపోయిన హేమ్చందర్ రెడ్డి పైన నూతన ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి తాను చేసిన అక్రమాలు అన్ని బయటకు తెప్పించే విధంగా విచారణ జరిపి విద్యార్థుల భవిష్యత్తుకు నాశనానికి కారణమైన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి..

సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో సుబ్బరాజు ఆదేశం

ఉరవకొండ సచివాలయం ఆకస్మిక తనిఖీ

సచివాలయ ఉద్యోగస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

విశాలాంధ్ర-ఉరవకొండ : సచివాలయాల సిబ్బంది సక్రమం గా విధులు నిర్వహించాలని ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. బుధవారం ఉరవకొండలోని సచివాలయం 1తో పాటు బుదగవి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సచివాలయాలలోని రికార్డులను పరిశీలించి హాజరుతో సచివాలయ పరిధిలో ప్రజాసమస్యల గురించి ఆరా తీశారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ పని వేళలలో సమయపాలన తప్పకుండా పాటించాలని విధులు పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జయరాములు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గొడవలు,అల్లర్ల జోలికెళ్తే జైలుపాలే

-జిల్లా ఎస్పీ గౌతమిశాలి

విశాలాంధ్ర-రాప్తాడు: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.. గ్రామాల్లో ఎవరైనా గొడవలు, అల్లర్ల జోలికెళ్తే జైలు పాలు తప్పదని ఎస్పీ గౌతమిశాలి హెచ్చరించారు. బుధవారం రాప్తాడు మండలం బుక్కచెర్ల, పాలచెర్ల గ్రామాలలో, ఆత్మకూరు మండలం తోపుదుర్తి, సనప, మదిగుబ్బ, బి.యాలేరు గ్రామాలలో జిల్లా ఎస్పీ పర్యటించారు. సమస్యాత్మక గ్రామాల్లో తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఆయా గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. ఎన్నికల ఘట్టం పూర్తిగా ముగిసిందని... ఇకపై రాజకీయాలను మరచి గ్రామాల్లో ఒకరికొకరు సుహృద్భావ వాతావరణంలో జీవించాలని కోరారు. ఘర్షణలు, హింసాత్మక ఘటనల జోలికెళ్లి కేసుల్లో ఇరుక్కుపోవద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల ద్వారా చట్టపరిధిలో పరిష్కరించుకోవాలని సూచించారు.

గ్రామాల్లో ప్రశాంతత లోపించే విధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యాత్మక గ్రామాల పర్యటనకు మునుపు రాప్తాడు పోలీసు స్టేషన్ ఎస్పీ సందర్శించారు. ఆ పోలీసు స్టేషన్ పరిధిలోని తాజా పరిస్థితులను సి.ఐ మునిస్వామిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ముగిసినప్పటికీ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు ఉత్పన్నం కాకుండా కట్టడి చేయాలని ఆదేశించారు. ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి, ఇటుకలపల్లి సి.ఐ నరేంద్రరెడ్డిలు ఉన్నారు.

అన్ని వర్గాలకు అండగా ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: మాజీ మంత్రి పరిటాల సునీత ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో అన్ని వర్గాలకు అండగా ఉంటారని మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, అన్నారు. రామగిరి మండలం టీడీపీ కార్యాలయంలో బుధవారం కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలవడంతో త్వరలో మంత్రి అవుతారన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు, ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసరి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, మాజీ ఎంపీపీ పరంధామయాదవ్, ఆంజనేయులు, పేపర్ శీన, అక్కులప్ప, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసేందుకు భద్రతా చర్యలు చేపట్టిన ప్రతీఒక్కరికీ కృతజ్ఞతలు

సమష్టి కృషి అభినందనీయం

ఎస్పీ గౌతమిసాలి

విశాలాంధ్ర-అనంతపురం: కౌంటింగు ప్రశాంతంగా ముగిసేందుకు భద్రతా చర్యలు చేపట్టిన ప్రతీఒక్కరికీ జిల్లా ఎస్పీ గౌతమిసాలి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో నిన్న కౌంటింగు బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది వ కేంద్ర, రాష్ట్ర బలగాలతో ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఎస్పీ సమావేశమయ్యారు. అందరూ సమిష్టిగా కష్టపడటం వల్లనే జిల్లాలో కౌంటింగు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందన్నారు. ప్రతిఒక్కరూ అంకితభావం, చిత్తశుద్ధితో పని చేయడం ముదావహం అన్నారు. పోలింగు తర్వాత తలెత్తిన ఘర్షణలు, అల్లర్ల వల్ల అందరి దృష్టి జిల్లాపైన ఉండేదన్నారు. ఎన్నికలలో ఆఖరు మరియు కీలక ఘట్టమైన కౌంటింగు ప్రశాంతంగా ముగించేలా ఉత్తర్వులు జారీ కావడంతో పాటు అదనంగా బలగాలు రావడం జరిగిందన్నారు. అయినప్పటికీ... కౌంటింగు రోజున అవాంఛనీయ ఘటనలు తలెత్తే అవకాశం ఉండొచ్చని అనుకున్నారు. అయితే ప్రశాంతంగా ముగియడం శుభ పరిణామమన్నారు. ఇదే స్ఫూర్తితోనే మరికొన్ని రోజులు శ్రమించి జిల్లాను ప్రశాంతంగా ఉంచుదామని పిలుపునిచ్చారు. అదేవిధంగా.. కౌంటింగు ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసమావేశంలో పలువురు డీఎస్పీలు, సి.ఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐలు, సిబ్బంది మరియు కేంద్ర, రాష్ట్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.

తన గెలుపునకు కృషి చేసిన అందరికీ రుణపడి ఉంటా

-ఎమ్మెల్యే పరిటాల సునీత, యువనేత పరిటాల శ్రీరామ్

-జనసంద్రంగా మారిన వెంకటాపురం

అభిమానులతో పరిటాల సునీత, పరిటాల శ్రీరాం..

విశాలాంధ్ర-రాప్తాడు : నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను గెలవడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పరిటాల సునీత, అన్నారు. పరిటాల సునీత నాల్గవ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెల్లడంతో ఆ గ్రామం జన సంద్రంగా మారింది. బీజేపీ, సీపీఐ నాయకులతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా, ధర్మవరం, పెనుకొండతోపాటు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 20వేల మందికి పైగా తరలి రావడంతో వెంకటాపురం కిక్కిరిసింది. కేకులు కట్ చేయడంతోపాటు పెద్ద ఎత్తున పూలహారాలు, శాలువాలతో తీసుకొచ్చి సునీతకు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ను సత్కరించారు. తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇలవేల్పు యల్లమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. పార్టీ కోసం చాలా మంది అలుపెరగ కుండా పని చేశారని.. వారికి భవిష్యత్ లో తగిన ప్రాధాన్యం ఉంటుం దన్నారు. మన విజయం తర్వాత గ్రామాల్లో సంబరాలు చేసుకునే సమయంలో సంయమనంతో ఉండాలన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, కవ్వింపు చర్యలకు పాల్పడినా.. సహనం కోల్పోవద్దన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని.. ఆ తర్వాత అంతా కలసి మెలసి ఉండాలని సూచించారు.

ఉరవకొండ నియోజకవర్గంలో ప్రతి మండలంలోనూ టీడీపీ ఆధిక్యం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కూడా 2024 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఆధిక్యత సాధించింది. మంగళవారం కౌంటింగ్ సందర్భంగా అసెంబ్లీ ఫలితాలు రావడంతో ఉరవకొండ నియోజకవర్గం చరిత్రలోనే అత్యధికంగా 21,704 మెజార్టీతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ గెలుపొందారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో 1,94539ఓట్లు పోలయ్యాయి. ఇందులో పయ్యావుల కేశవ్‌కు 102,046 ఓట్లు రాగా, వైసీపీ అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డికి 80342 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డికి 4529ఓట్లు మిగిలిన అభ్యర్థులకు 5690 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలోని విడపనకల్లు మండలంలో టిడిపి అభ్యర్థికి 19013 ఓట్లు రాక వైసీపీ అభ్యర్థికి 16659 ఓట్లు వచ్చాయి ఈ మండలంలో టీడీపీ అభ్యర్థికి 2354 ఓట్లు మెజార్టీ రావడం జరిగింది. అలాగే వజ్రకరూరు మండలంలో టీడీపీ అభ్యర్థికి 18,290 ఓట్లు వైసిపి అభ్యర్థికి 15,958 ఓట్లు వచ్చాయి ఈ మండలంలో కూడా టిడిపికి 2332 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఉరవకొండ మండలంలో టీడీపీ అభ్యర్థికి 30,414 ఓట్లు వైసిపి అభ్యర్థికి 22,474 ఓట్లు పోలయ్యాయి. ఈ మండలంలో కూడా టీడీపీకి 7,940 ఓట్లు మెజార్టీ వచ్చింది. బెలుగుప్ప మండలంలో టిడిపికి 17,244 ఓట్లు వైసీపీ పార్టీకి 12,659 ఓట్లు వచ్చాయి ఈ మండలంలో కూడా టిడిపికి 4,585 ఓట్లు మెజార్టీ రావడం జరిగింది. కూడేరు మండలంలో టీడీపీ పార్టీకి 15,589 ఓట్లు వైసిపికి 11,996 ఓట్లు పోలైన ఈ మండలంలో టీడీపీ పార్టీకి 3,593 ఓట్లు మెజార్టీ రావడం జరిగింది. అలాగే ఉరవకొండ పట్టణంలో కూడా టిడిపి పార్టీకి 3239 ఓట్లు మెజార్టీ రావడం జరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఐదు మండలాల్లో కూడా టిడిపి పార్టీకి ఓట్లు వేసి పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించారు.

పెరిగిపోతున్న ఉష్ణోగ్రత కాలుష్యాన్ని అరికడదాం..

- సమాజ రక్షణకై మొక్కలు నాటడమే ఏకైక మార్గం - ఎస్ కె.ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

పర్యావరణంపై ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్కే ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సహకారంతో కుందుర్పి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న విలువల బడి వేసవి శిబిరాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఎస్ కె. ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్.కె. లెనిన్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను విపరీతంగా నరికి వేయడం, వాహనాలు, పరిశ్రమల ద్వారా వెలువడుతున్న కర్బన ఉద్గారాల వల్ల గాలిలో ఉష్ణోగ్రత, కాలుష్యం విపరీతంగా పెరుగుతోందని దీనివల్ల భూతాపం పెరిగి మంచు పర్వతాలు కరిగి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను తమ బాధ్యతగా చేసుకుని మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా విలువల బడుల విద్యార్థులందరూ వారి గ్రామాలలో ర్యాలీలు నిర్వహిస్తూ, పర్యావరణ నినాదాలు చేస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం తాము తయారుచేసిన లక్షకు పైగా విత్తన బంతులను కుందుర్పి మండల వ్యాప్తంగా అటవీ పరిసర ప్రాంతాలలో, కొండలు , గుట్టలలో ఖాళీ స్థలాలలో రోడ్లకి ఇరువైపులా వెదజల్లారు. ఈ సందర్భంగా మొక్కలు నాటాలంటూ, ప్రకృతిని కాపాడుకోవాలంటూ విలువల బడుల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అందరినీ ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు లక్ష్మణమూర్తి, బొమ్మలింగ, రఘువీరా, దిలీప్, శ్రీకాంత్, విలువలబడి ఉపాధ్యాయులు నాగరాజు ,నింగప్ప, శ్రీలత, చంద్రన్న, హనుమంతరాయుడు, అనిత, మంజుల, మల్లికార్జున, లీలావతి, సౌమ్య, గిరి ప్రసాద్ తోపాటు ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పాముకాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో పాము కాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తెలుగు దేవన్న (55) బుధ వారం తెల్లవారుజామున ఇంటిలో నుండి బయటకు రాగా ఆవరణలో ఉన్న విషపాము కాటు వేసింది. దీంతో కుటుంబ సభ్యులు కణేకల్లు క్రాసింగ్ లోని ఆర్డీటి ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం బళ్లారి విమ్స్‌కు తరలించగా మార్గమధ్యంలోని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు తెలుగుదేవన్నకు భార్య చిత్తమ్మతోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జీజీహెచ్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం....

మొక్కలు నాటిన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-అనంతపురం: ప్రపంచ పర్యావరణ దినాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకోవడం జరుగుతోందని అడిషనల్ డి.యం.ఇ /సూపరింటెండెంట్ డాక్టర్.కే.యస్.యస్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఈ భూమి అనే గ్రహాన్ని రక్షించడానికి మిలియన్ల మంది ప్రజలు నిమగ్నమై పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్యం శరీరానికే కాదు పరిసరాలు కలుషితం కాకుండా ఉంటేనే మనం ఆరోగ్యం గా జీవించగలుగుతామన్నారు. పర్యావరణానికి మేలు చేకూర్చే విధంగా మొక్కలను నాటడం, జల సంరక్షణలో, సురక్షిత జల సంరక్షణకు పాటుపడడం మన బాధ్యత కావాలని ఆశిస్తూ.. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజున ఒక మొక్కను నాటితే ఈ పర్యావరణ దినోత్సవానికి మంచి బహుమానం ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యం.వో. డాక్టర్. పద్మజ,డాక్టర్. హేమలత, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జేఎన్టీయూ-బి.టి.హెచ్ స్వీడన్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

విశాలాంధ్ర-జేఎన్టీయూ: బ్లెకింగ్ విశ్వవిద్యాలయం, (స్వీడన్) అవగాహన ఒప్పందంలో భాగంగా గత కొన్ని సంవత్సరములుగా నాలుగు సంవత్సరములు, ఆరు సంవత్సరముల కోర్సులను సాంకేతిక విద్యలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. నాలుగు సంవత్సరాల కోర్సులో భాగంగా బీ.టెక్. (కంప్యూటర్ సైన్సు), బీ.టెక్ (ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్) కోర్సులను అందిస్తున్నది. మూడు సంవత్సరముల బీ.టెక్ కోర్సును జేఎన్టీయూ అనంతపురంలో, ఒక సంవత్సరం బి.యస్.కోర్సును డిటిహెచ్ స్వీడన్ లో అభ్యసించవచ్చును. ఉత్సాహవంతులైన అభ్యర్థులు మాస్టర్ కోర్సును కూడా మరో రెండు సంవత్సరాల పాటు అభ్యసించవచ్చును..

ఇతర కోర్సు వివరములు, సందేహాలు నివృత్తి చేయడానికి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. డైరెక్టర్, ఫారన్ ఎఫైర్స్ మొబైల్ నెంబర్ 9000466465ను సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు పట్టణ ప్రజలు, నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు బుధవారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. అనంతపురం నుండి కళ్యాణదుర్గం ప్రజా వేదికకు రావడానికి సురేంద్రబాబు భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. నియోజకవర్గం బార్డర్ సీబావి గ్రామం నుంచి అడుగడుగునా గజమాలలు, మేళాలు తాళాలు తప్పట్లతో కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. తనని నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు సురేంద్రబాబు కృతజ్ఞతలు తెలుపుతూ ముందుకు సాగారు. తాను ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటానని, నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. అక్కమ్మ కొండ క్రాస్ వద్దకు రాగానే గజమాలతో కార్యకర్తలు నాయకులు సత్కరించారు. ముందుకు సాగుతుండగా భారీ వర్షం కురిసింది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామ సమీపము వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాకెట్ల గ్రామానికి చెందిన దాసరి నాగభూషణం, బోయ హనుమక్క అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఉరవకొండ నుంచి కళ్యాణదుర్గానికి వెళుతున్న ఆర్టీసీ బస్సు రాకెట్ల నుంచి ఉరవకొండ కి వస్తున్న ఆటో రెండు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో వస్తున్న ఇద్దరు వ్యక్తులు కూడా ప్రమాద సంఘటన వద్దే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రమాద సంఘటనను తెలుసుకున్న ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పై మధుసూదన్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతులకు నివాళులర్పించారు. మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు ఒక్కొక్కరికి వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర యువజన నాయకులు కొనకొండ్ల భీమిరెడ్డి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలను సందర్శించి ఆయన నివాళులర్పించారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటనపై ఉరవకొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ..

: డిఎఫ్ఓ వినీత్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిఎఫ్ఓ వినీత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు మండలం పంపనూరు నాగారవణంలో డిఎఫ్ఓ, అటవీ శాఖ సిబ్బంది, డిడబ్ల్యూ ఎంపి సిబ్బంది, తదితరులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో మొత్తం 20 చోట్ల 4600 మొక్కలు నాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఔత్సాహికులు రూపక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సవితమ్మ గెలుపు తల్లిదండ్రులను అంకితం

తల్లికి తన గెలుపు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సవితమ్మ, పార్టీ కార్యకర్తలు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎంపికైన సవితమ్మ బుధవారం తన గెలుపు సందర్భంగా తండ్రి స్వర్గీయ యస్ రామచంద్రారెడ్డి మాజీ మంత్రి మాజీ ఎంపీ, సమాధి వద్ద నివాళులర్పించి తన గెలుపు పత్రాన్ని సమాధి వద్ద ఉంచి పూజ చేశ్యారు. ఎల్లప్పుడూ తనకు ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. కార్యకర్తల నడుమ రామచంద్రారెడ్డి అమరహై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అలాగే తన తల్లి గాయత్రమ్మ ఆశీస్సులు తీసుకొని తన గెలుపుకు కారణమైన కుటుంబ సభ్యులతో తన ఆనందాన్ని పంచుకున్నారు. 20 సంవత్సరాల క్రితం రాజకీయ కుటుంబానికి మరలా రాజకీయం కలిసి వచ్చిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మంచి ఉన్నత పదవులు రావాలని ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రివర్గంలోనూ మా కుటుంబానికి చోటు లభించిందని అలాగే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మంత్రివర్గంలో రామచంద్రారెడ్డికి అవకాశం ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ మా కుటుంబం ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చిందని అలాగే ఇప్పుడు కూడా తన కూతురు సవితమ్మకు మంచి అవకాశం లభిస్తుందని చంద్రబాబుకు మా కుటుంబం పై ఎంతో నమ్మకం ఉందని తల్లి గాయిత్రమ్మ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆమెతోపాటుగా పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓట్లలెక్కింపు పూర్తి..

- సహకరించిన అందరికీ ధన్యవాదాలు

- ఎన్నికల అధికారి, కలెక్టర్ అరుణ్ బాబు..

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: జిల్లాలో ఓట్లలెక్కింపు ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని రెండు కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది ఎంతో నిబద్ధతతో వ్యవహరిస్తూ వారి విధులు సక్రమంగా నిర్వహించారన్నారు. అదే విధంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఎన్నికల అబ్జర్వర్లకు ఆయన ధన్యవాదములు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఇతర పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. అదే విధంగా ఓట్లలెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పక్షాల ప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ నుంచి ఎన్నికలు ముగిసే వరకు ప్రతి దశలోను ఆయా అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారని కలెక్టర్ కొనియాడారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని విధాలా సహకరించిన జిల్లా ప్రజలకు, రెవిన్యూ శాఖాధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, ఎఆర్ఓలు, సూపర్ వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఇ ఆర్ వో లు,అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టార్ అధికారులు,జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి అన్ని శాఖల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, యంపిడివోలు, తదితరులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే సత్య కుమార్‌యాదవ్ గెలుపు పట్ల హర్షం..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా సత్య కుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపు పొందడం పట్ల బిజెపి కార్యాలయంలో అభిమానుల సందడి నెలకొన్నది. బుధవారం సత్యకుమార్ యాదవ్ ర్యాలీలో కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జయజయ ధ్వానాలతో హోరెత్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇది ధర్మవరం ప్రజల గెలుపు అని, ప్రజలు రాక్షస పాలనకు ముగింపు పలికారని, , ఇకనుండి ధర్మవరం అభివృద్ధి బాధ్యత నాది అని స్పష్టం చేశారు. నియోజకవంం నుండి వేలాది మంది ప్రజలు నాకు అభినందన శుభాకాంక్షలు తెలపడానికి రావడం నిజంగా చరిత్రలో గుర్తుపెట్టుకోవాల్సిన అంశం అని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గజమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్యకుమార్‌ని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. వేలాది మందితో కార్యాలయం కిక్కిరిసిపోయింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి అరాచక పాలనలో అభివృద్ధికి దూరమైన ఈ నియోజకవర్గాన్ని జాతీయ స్థాయిలో పేరు తెస్తానని హామీ ఇచ్చారు నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు.

ఆలింగనంతో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలో ఎప్పుడూ లేనంత అత్యధిక మెజార్టీతో ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి బీజేపీ కార్యాలయానికి స్వయంగా వెళ్లి ఆయన్ను ఆలింగనం చేసుకొని అభినందనలు తెలిపారు. తొలుత పట్టణంలోని శివాలయంలో గెలుపు సందర్భంగా పూజలను నిర్వహించారు. చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడు సత్యకుమార్ యాదవ్ రూపంలో నియోజకవర్గ ప్రజలకు ఒక వరం ఇచ్చారని అన్నారు. సత్యకుమార్ యాదవ్, చిలకం మధుసూదన్‌రెడ్డి ఇద్దరూ చిరునవ్వులతో ఆలింగణం చేసుకున్న వైనం టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఎంతో ఉత్తేజపరిచింది. అందరి సహాయ సహకారాల వల్లే నేడు ఇంత మెజారిటీతో ధర్మవరం ఎమ్మెల్యేగా తాను గెలుపొందాననని పేర్కొన్నారు.

ప్రజలకు, అధికారులకు, పార్టీల నాయకులకు ఆర్డీఓ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో మే 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరగడం, కౌంటింగ్ ఎలాంటి గొడవలు లేకుండా ముగియడంతో ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీ నాయకులకు ఇండిపెండెంట్ అభ్యర్థులకు బుధవారం ఆర్డీవో వెంకటశివ రామిరెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును సమన్వయంతో ఓపికతో అర్ధరాత్రి వరకు వేచిఉంచి సద్వినియోగం చేసుకోవం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్ తదితరులు అహర్నిశలు రాత్రనకా, పగలనకా ఎన్నికల విధులు విజయవంతం చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అధిక సంఖ్యలో మహిళా ఓటర్లు ఉండడం అనేది కీలక అంశంగా మారిందని తెలిపారు.

శ్రీ చైతన్య పాఠశాల సీజ్

చైతన్య పాఠశాలను సీజ్ చేసిన ఎంఈఓ చెన్నకృష్ణ, విద్యార్థి నేతలు

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్స్ నిర్వహిస్తూ పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాలను ఎంఈఓ చెన్న కృష్ణ సీజ్ చేశారు. ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్, ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు నరసింహులు ఫిర్యాదు మేరకు బుధవారం సీజ్ చేశారు. విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధను తుంగలో తొక్కి వేసవి సెలవు దినాల్లో అక్రమ పద్ధతుల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తూ వేల రుపాయలకు పుస్తకాలు అమ్ముతూ సామాన్య లకు విద్యను దూరం చేస్తున్న పాఠశాలపై తక్షణం చర్యలు చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి చెన్నకృష్ణ కు విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ వై ఎఫ్ జిల్లా నాయకులు రాజేష్,ఆనంద్, పృథ్విరాజ్,అభిదర్శన్ పాల్గొన్నారు.

సత్యకుమార్‌యాదవ్‌కు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అభినందన

విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియో జకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవుకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ద్వారా నవరత్నాలు అనే పథకం ద్వారా అన్ని వర్గాల వారికి న్యాయం చేశామని, తాము ఎందుకు ఓడిపోయామే అంతు పట్టడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా వారు బావోద్వేకంతో ఒక పోస్టును కూడా విడుదల చేశారు. నాన్ లోకల్ వ్యక్తి అయిన సత్యకుమార్ గెలుపొందడం ఆశ్చర్యానికి గురి చేసిందని తెలిపారు. ఈ ఫలితాలు చూస్తుంటే నాకెంతో బాధ కలుగుతోందని, నిజాయితీగా ఉంటే సరిపోదు అనుకుంటా అబద్దాలు నేను ఆడలేకపోయానని ఇది నా దురదృష్టకరమని తెలిపారు.

నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పెరగడమే బీజేపీ అభ్యర్థికి కలసివచ్చింది..

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పెరగడమే బిజెపి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ కి కలిసి రావడం జరిగింది. గతంలో పోల్చితే ఈసారి 3.12 శాతం ఓట్లు అధికం కావడం జరిగింది. సత్య కుమార్ యాదవ్ నెల రోజులలోపే నియోజకవర్గ ప్రజలను ఆకట్టుకోవడం, అమిత్ షా, కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖులు, యాంకర్లు రావడం అతనికి ఓ ఇమేజ్ రావడం, ప్రజలు కూడా సత్య కుమార్ యాదవ్ అభివృద్ధి చేస్తాడన్న నమ్మకం కలిగింది. 2014 నుంచి 2024 వరకు జరిగిన మూడు ఎన్నికలను బేజీ చేసుకుంటే ప్రతి ఎన్నికకు పోలింగ్ శాతం పెరుగుతూనే ఉన్నది. 2024 ఎన్నికల్లో కూడా ఇదే పునరావతం కావడం వల్లనే ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించింది. 2014లో శాతం పోలింగ్ కావడం, ఈసారి 88.82 కావడంకావడం జరిగింది. మొత్తం నియోజకవర్గంలో 2,45,758 ఓటర్లు ఉండగా 2,18,282 ఓట్లు పోల్ అయ్యాయి. దీంతోపాటు పోస్టల్ బ్యాలెట్లు 2,6 28, సర్వీస్ ఓట్లు 258, హెూమ్ ఓట్లు 369 కలిసి రావడం జరిగింది. 2014లో గోనుగుంట్ల సూర్యనారాయణ టిడిపి కు 99,246 ఓట్లతో ఎమ్మెల్యే కావడం, 2019లో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వైసీపీ పార్టీకు 1,06,909 ఓట్లు రావడం జరిగింది. ఏది ఏమైనా, ఏ పార్టీ వచ్చిన, ఓట్ల శాతం పెరగడంలోనే ఆ పార్టీకి అదృష్టం కలిసి వచ్చిందని చెప్పవచ్చును.

ఇది ప్రజల విజయం.. వారికే అంకితం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గం లో ప్రజలు ఇచ్చిన అఖండ విజయాన్ని ప్రజలకు అంకితం ఇస్తున్నామని ఇది ప్రజా విజయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం పుట్టపర్తి లోని సత్యమ్మ దేవాలయం వెళ్లి ఆమెతోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు .ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మన్ననలను పొందాలని రత్నాకర్ సూచించారు.అక్కడ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం ఆమె పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నా పట్ల నమ్మకంతో ప్రజలు తమ సొంత ఆడబిడ్డలా ఆదరించి అభిమానించి నన్ను గెలిపించినందుకు వారికి రుణపడి ఉంటామన్నారు. అలాగే మా మామయ్య నా భర్త సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.ప్రజా సేవ చేస్తూ వారి రుణాన్ని తీర్చుకుంటామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని యువతకు ఉపాధి కల్పించే విధంగా కియో లాంటి పెద్ద పరిశ్రమ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాపై నమ్మకం ఉంచి పల్లె కుటుంబానికి టికెట్ కేటాయించిన చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ప్రజలు ఇచ్చిన తీర్పు విలక్షణమైనది. మాజీ మంత్రి పల్లె.. రాష్ట్ర ప్రజలు లక్షణమైన తీర్పు ఇచ్చారని రాక్షసిన పాలన అంతం చేయడానికి కంకణం కట్టుకుని టిడిపి పై నమ్మకంతో అఖండ మెజార్టీనిస్తూ గౌరవించారని పేర్కొన్నారు చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఓటుతో జగన్‌ల్లకు బుద్ధి చెప్పారన్నారు. ఉద్యోగస్తులు, నిరుద్యోగులు, అంగనవాడి, ఆశ వర్కర్లు ,వృద్ధులు వికలాంగులు , అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనను తిరస్కరించారన్నారు .ఐదేళ్ల పాలనలో నరకం అనుభవించామని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదేళ్లలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పైన అనేక కేసులు పెట్టారన్నారు. ముఖ్యంగా చంద్రబాబును దాదాపు రెండు నెలలపాటు జైల్లో ఉంచారని నిజాయితీ పరుడైన ఆయనను అంతగా వేధించడం ప్రజలు సహించలేకపోయారన్నారు . అందుకే అన్ని వర్గాల ప్రజలు ఓటుతో తగిన బుద్ధిచెప్పారని రాక్షస పాలనకు అంతం పలికారన్నారు. విద్యావంతురాలు యువతకు అవకాశం ఇవ్వాలన్న సంకల్పంతో అధిష్టానం పల్లె సింధూర రెడ్డికి టికెట్ ఇచ్చారన్నారు. అధిష్టానం నమ్మకాన్ని ప్రజల ఆశలను నెరవేర్చడానికి పల్లె సింధూర రెడ్డి కృషి చేస్తుందన్నారు.

పెనుకొండ నియోజకవర్గం నుండి ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఎంపిక

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గం నుంచి జరిగిన సాధారణ ఎన్నికలలో ఇద్దరు ప్రజాప్రతినిధులకు అవకాశం దొరికింది ఒకరు హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి పెనుకొండ నియోజకవర్గం చెందిన వ్యక్తి,, ఎమ్మెల్యే సవితమ్మ కూడా ఇదే నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. ఎమ్మెల్యే సవితమ్మకు నియోజకవర్గ వ్యాప్తంగా 5 మండలాలు ఉన్నాయి మండలాలు వారిగా ఆమెకు 33,388 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు మండలాల వారీగా పెనుకొండలో 8196 ఓట్ల మెజార్టీ రోద్ద%శీ% 4359 ఓట్లు మెజార్టీ పరిగి మండలం 7,726 ఓట్ల మెజార్టీ గోరంట్ల 4707 ఓట్ల మెజార్టీ సోమందేపల్లి 7177 మెజార్టీ అలాగే పోస్టల్ బ్యాలెట్‌లలో 1223 ఓట్లు ఆదిక్యం రావడంతో మొత్తం 33,388 భారీ మెజార్టీ వచ్చింది. అలాగే హిందూపురం ఎంపీ బికే పార్థసారధికి 125607 ఓట్ల మెజార్టీతో గెలిచారు ఆయనకు నియోజకవర్గం 17183 ఓట్లు అధికంగా వచ్చాయి నియోజక వర్గాల వారీగా చూస్తే మడకశిర 351 ఓట్లు మెజార్టీ హిందూ పురం 32,597 ఓట్ల మెజార్టీ పెనుకొండ 33 388 ఓట్లు మెజార్టీ పుట్టపర్తి 8760 ఓట్లు మెజార్టీ ధర్మవరం 374 ఓట్లు మెజార్టీ కదిరి 6 265 ఓట్లు మెజార్టీ రాప్తాడు 23 329 ఓట్లు మెజార్టీ రావడంతో మొత్తం 1,08424 మెజార్టీ ఉండగా ఆయనకు 1,25,607 కోట్లు వచ్చాయి 17,183 ఓట్లు అధికంగా వచ్చాయి ఈ మెజార్టీతో కార్యకర్తల్లో మంచి ఊపు వచ్చిందని పాత రోజులు మళ్లీ వచ్చాయని టీడీపీ కంచుకోటగా ఉన్న నియోజకవర్గాన్ని పదిలం చేస్తామని ఎమ్మెల్యే సవితమ్మ ఎంపీ పార్థసారథి తెలిపారు. ఎమ్మెల్యే ఎంపీలకు ప్రజలు పెద్దఎత్తున శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

జనమా టీడీపీ వనమా...

విశాలాంధ్ర-కదిరి : టీడీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కందికుంట వెంకట ప్రసాద్ అభినందన ర్యాలీ బుధవారం టీడీపీ నాయకులు నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనడంతో జనమా అది టీడీపీ వనమా అనేలా తలపించింది. ఆరు మండలాల నుండి విచ్చేసిన కార్యకర్తలు నాయకులతో ఇసుక వేస్తే రాలనంత ప్రజానీకం పోగయింది. పీవీ ఆర్ ఫంక్షన్ హాల్ నుండి మొదలైన ర్యాలీ నానా దర్గా మీదుగా ఆయన నివాసం వరకు భారీ జన సందోహం మధ్య కొనసాగింది. ఆయన కార్యకర్తలకు అభివాదం చేస్తూ తాలూకా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజలందరికీ తోడు నీడై ఉంటూ, తాగు సాగు విద్యా వైద్యం ఉపాధి రంగాలను బలోపేతం చేస్తానని తెలిపారు.

ఇకపై మీ వెంటే ఉంటూ.. సేవ చేస్తా

విశాలాంధ్ర-కదిరి: టీడీపీ ఎమ్మెల్యేగా నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసిన ప్రతి ఒక్క ఓటరు దేవుడికి ధన్యవాదాలు కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన శ్రీమత్ ఖాద్రీశుని దర్శనం అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకొన్నారు. పట్టణ సమీపంలోని పివి ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన వెల్లువ సమావేశంలో పాలీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ వెన్నుదన్నుగా వుంటానని భరోసా ఇచ్చారు. ఇకపై మీ వెంటే ఉండి మీ పెద్ద బిడ్డలా సేవ చేస్తానని భరోసా ఇచ్చారు. ఆరు మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణంపై ప్రతిఒక్కరూ అవగాహన తెచ్చుకోవాలి.. డాక్టర్ బషీర్

విశాలాంధ్ర-ధర్మవరం : పర్యావరణంపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు పలు విషయాలను తెలిపారు. పర్యావరణం రక్షించుకోపోతే మనుగడ ఉండదని తెలిపారు. పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి అవసరమైన అవగాహనను పెంచుకోవడా నికి తప్పక కొన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశాలను కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తిపై పర్యావరణం ఆధారపడి ఉందని తెలిపారు. ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం ద్వారా 1973లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ప్రారంభించబడ్డాయని తెలిపారు. ఈ పర్యావరణంపై ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రభుత్వాలు కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. యువతి యువకులు కూడా ఈ పర్యావరణ పై అవగాహన కల్పించుకొని రక్షణ ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు.

చేనేత పరిశ్రమను కాపాడండి ..

విశాలాంధ్ర-ధర్మవరం : చేనేత పరిశ్రమను కాపాడాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింకా చలపతి, జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ పేర్కొ న్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ముందుగా అసెంబ్లీ ఎలక్షన్లో ధర్మవరం ఎమ్మెల్యేగా ఎన్నికైన సత్యకుమార్ యాదవ్‌కు చేనేత కార్మిక సంఘం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరం అంటే చేనేత పరిశ్రమకు ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిందని, కొన్ని సంవత్సరాల క్రితం ధర్మవరం చేనేత పరిశ్రమ ఎంతోమందికి ఉపాధి కల్పించిందని తెలిపారు. గతంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా నిలదొక్కుకొందన్నారు. అయితే ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది అని, దీనికి కారణం కొంతమంది స్వార్థపరులు వారి ఆదాయాన్ని మూడు రెట్లు పెంచుకోవడానికి పవర్ లూమ్స్ మగ్గాలను చట్ట వ్యతిరేకంగా ధర్మవరానికి తీసుకువచ్చి చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు కేటాయించిన 11 రకాలను పవర్లూమ్స్ మగ్గాలలో వేయకూడదు అన్న నిబంధన ఉన్న, తుంగలో తొక్కి విచ్చలవిడిగా ధర్మవరంలో పవర్లూమ్స్ మగ్గాలను నడిపిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అండగా నిలబడ్డారని, తనిఖీలకు వచ్చిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులను బెదిరించారని పేర్కొన్నారు. 2023వలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్మవరంలో పవర్లూమ్స్ మగ్గాలలో ఫీవర్ టు ఫీవర్ నేయకూడదని నిరాహార దీక్షలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి స్పందించకపోగా నన్ను తిట్టిన వారికి నోరు పడిపోయిందని, సిపిఐ కార్యదర్శి మధుపైన అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపారని పేర్కొన్నారు. మేము అప్పుడే చెప్పాం... చేనేత కార్మికుల ఉపాధి పై కొడుతున్నారు.. కానీ మా కార్మికుల దగ్గర ఓటు అనే ఒక ఆయుధం ఉన్నదని రాబోయే ఎలక్షన్లలో తమ సత్తా చూపిస్తామని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. పవర్లూమ్ మగ్గాలకు మేము వ్యతిరేకం కాదు కానీ ఫీవర్ టు ఫీవర్ నేయకుండా చూడాలని, ప్రస్తుత ఎమ్మెల్యే సత్యకుమార్ చేనేత పరిశ్రమను చేనేత కార్మికులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు విజయభాస్కర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎమ్మెల్యేలకు బెస్ట్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్టార్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కమ్మలవాండ్లపల్లి వద్ద గల (బెస్ట్) భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ ఎస్ఎస్ బిలిగి వైస్-ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ (ఇంఛార్జి) జయ ప్రకాష్ టి.జి.లు నూతనంగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఉమ్మడి టిడిపి, బిజెపి, జనసేన ఎమ్మెల్యే సవితమ్మ కి, హిందూపూరం పార్లమెంట్ ఎంపీ బీకే. పార్థసారథిని కలిసి వారి అద్భుతమైన విజయాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి పెనుకొండ నియోజకవర్గంను హిందూపురం పార్లమెంట్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని కోరారు.

చేనేత కార్మిక వర్గాలకు కృతజ్ఞతలు తెలిపిన మహిళా నేత

విశాలాంధ్ర-ధర్మవరం: చేనేత కార్మిక వర్గీయులకు, నియోజకవర్గ ప్రజలకు ఈనెల 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ యాదవును అఖండ మెజారిటీతో గెలిపించిన వారందరికీ ప్రత్యక్షంగా పరోక్షంగా చేనేత మహిళా నాయకురాలు సంకారపు జయ శ్రీ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. బుధవారం మె మాట్లాడుతూ 56 సంవత్సరాలు తర్వాత నియోజకవర్గంలో ఒక బీసీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో గల వివిధ వర్గాలకు చెందిన ప్రజలు గెలిపించుకోవడం శుభదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గం అభివృద్ధి బాటలో తప్పక నడిచే అవకాశం ఉందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా సత్య కుమార్ యాదవ్ నెల రోజులలోపే నియోజకవర్గ ప్రజలతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలుసుకుంటూ ప్రచారం నిర్వహించి ప్రజల హృదయాలలో గూడుకట్టుకున్నారని తెలిపారు. అతి క్లిష్టమైన పరిస్థితులలో నియోజకవర్గ ప్రజలు మే 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అర్ధరాత్రి వరకు తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకొని సత్య కుమార్ యాదవ్ గెలుపుకు కృషి చేయడం అనేది గర్వించదగ్గ విషయమని తెలిపారు. భవిష్యత్తులో చేనేత పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మికులకు, వివిధ వర్గాల వారికి సమస్యలను పరిష్కరించడంలో వారు తప్పకుండా అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి, మైనారిటీ ఇతర వర్గాల వారు నమ్ముకున్న వాటిని తప్పక పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులను తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. ఇక ఈ ఎన్నికల్లో మహిళల యొక్క ఓట్లు అధికంగా ఉండడం, వారు కూడా సత్య కుమార్ యాదవ్ కు ఓటు వేయడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. చేనేత సమస్యలను పరిష్కరించడంలో, తన వంతుగా సత్య కుమార్ యాదవ్ ద్వారా పరిష్కరించేందుకు తాను కూడా నిరంతరం కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 06, జూన్ 2024

నాయకులకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అనంతపురం, రాయదుర్గం పార్లమెంట్, అసెంబ్లీ ఎన్ని కల్లో గెలుపొందిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కాలవ శ్రీనివాసులును కలిసి టీడీపీ నాయకులు బుధవారం అభినందనలు తెలిపారు. అనంతపురం లోని వారి నివాసాలలో బొమ్మనహాళ్ మండలం నుండి టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రాయదుర్గం మార్కెట్యార్డు మాజీ చైర్మెన్ చంద్రహాస్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పీటీసీలు కుమ్మరి మల్లికార్జున, వాణి జగన్నాథరెడ్డి, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షులు యర్రగుంట్ల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి ఎస్పీ నాగరాజు, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, ముల్లంగి నారాయణస్వామి, మహేంద్ర, క్లష్టర్ కన్వీనర్ మాలపాటి ధనుంజయ తదితరులు కాలవ శ్రీనివాసులును, అంబికా లక్ష్మీనారాయణలను కలిసి వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. బొమ్మనహాళ్ మండలంలో భారీ మెజార్టీ తెలుగుదేశంకు రావడంపై టీడీపీ నాయకులను వారు అభినందించారు. ఉద్దేహాళ్, దర్గాహొన్నూరు, గోవిందవాడ, ఉంతకల్లు, క్రిష్ణాపురం తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు స్వామి, లక్ష్మీరెడ్డి ,పయ్యావుల మోహన్, పయ్యావుల నాగరాజు, పయ్యావుల అనిల్, శీన, నవీన్, సంగప్ప, రాము, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి
నిస్వార్ధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్

విశాలాంధ్ర-ఉరవకొండ: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నిస్వార్ధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్ పేర్కొన్నారు. బుధవారం పర్యా వరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిస్వార్ధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఉరవకొండలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో గురుజి హనుమంతప్ప,వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.అదేవిధంగా మొక్కలను విరివిగా పెంచాలని సూచిస్తూ మొక్కలు పంపిణీ చేశారు.అనంతరం శ్రీషిరిడి సాయి దేవాలయ ప్రాంగణంలో పిల్లలకు ప్రకృతి,పర్యావరణం అనే అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పరి రక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు భూమిపై ఎండలు తీవ్రత తగ్గాలన్న వర్షాలు బాగా కురవాలన్న పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అవకాశం ఉన్నంత మేరకు ఇండ్లు, పొలాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు నిస్వార్ధ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: మాజీ మంత్రి పరిటాల సునీత ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో అన్ని వర్గాలకు అండగా ఉంటారని మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు, అన్నారు. రామగిరి మండలం టీడీపీ కార్యాలయంలో బుధవారం కేకుకట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలవడంతో త్వరలో మంత్రి అవుతారన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు, ఓటేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసరి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, మాజీ ఎంపీపీ పరంధామయాదవ్, ఆంజనేయులు, పేపర్ శీన, అక్కులప్పలు పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గానికి నూతనంగా ఎమ్మెల్యేగా ఎంపికైన సవితమ్మ బుధవారం పెనుకొండ పట్టణం నందు దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధిగాంచిన బాబయ్య స్వామి దర్గా నందు ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు తెదేపా నాయకుడు దాదు ఆధ్వర్యంలో ఆమె స్వామి వారికి చాదర్ సమర్పించారు ముస్లిం కుటుంబ సభ్యులు ఆమెకు స్వాగతం పలుకుతూ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భవిష్యత్తులో మంచి జరగాలని పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె దర్గాలో కేక్ కోసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆమెతోపాటుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లీలావతి ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయల చెరువులోని లీలావతి ఆశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. చింతలాయ పల్లి గ్రామానికి చెందిన పప్పు పుల్లన్న 4వ వర్థంతి సందర్భంగా కుటుంబీకులు ఈ కార్యక్రమం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి విక్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నారాయణమ్మ, శేఖర్ నరసింహా, రామాంజనేయులు, కమల, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడులేని విధంగా రాష్ట్రంలో చూడని అభివృద్ధి సాధిస్తుంది
బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్

విశాలాంధ్ర-హిందూపురం: భారతీయ జనతా పార్టీ కూటమి ఎమ్మెల్యేగా బాలకృష్ణ విజయానికి అడ్డుకట్ట వేయాలని ప్రత్యర్థులు ఎన్ని రకాల పన్నాగాలు పన్నినా, ఓట్లను పక్కదోవ పట్టకుండా ప్రత్యర్థులు పన్నిన పన్నాగాన్ని, హిందూ సంఘాల సహకారంతో అడ్డుకట్ట వేయడంతో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ నల్లపేట పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ, ఇంతటి ఘన విజయం రావడానికి కృషి చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు, సానుభూతిపరులకు, భారతీయ జనతా పార్టీ సాంప్రదాయ ఓట్లను చీల్చి కూటమి అభ్యర్థి బాలకృష్ణ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలని, బిజెపి సాంప్రదాయ ఓట్లతో స్వార్థ రాజకీయాలు చేయాలని చూసే వారికి నోటాతో పాటి పడాల్సి వస్తుందని ఈ ఎన్నికలు స్పష్టం చేశాయని, 2014 నుండి 2019 వరకు, హిందూపురం ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలందరికీ తెలిసిన విషయమని, 2019 తర్వాత 2024 వరకు మన అసెంబ్లీలోనే కాదు, రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగదు లేదన్న విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర అభివృద్ధికి డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమని భావించి, మన రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమిని అఖండ విజయాన్ని అందించడం జరిగిందన్నారు.

నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు
గ్రామ వార్డు సచివాలయం దివ్యాంగజన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అశ్వర్థ

విశాలాంధ్ర-హిందూపురం : సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు, దివ్యాంగ ఉద్యోగులకు గత పాలనలో అనేక సంక్షేమం అందించి దివ్యాంగ ఉద్యోగులు పక్షపాతిగా పేరుపొందిన అనుభవంగల నాయకుడిగా, ఈ రాష్ట్రానికి సుభిక్ష పరిపాలన అభివృద్ధి చేయగలసమర్థుడు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి గ్రామ వార్డు సచివాలయం దివ్యాంగజన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అశ్వర్థ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగ ఉద్యోగుల పట్ల సేవ దృక్పథంతో దివ్యాంగ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి రావలసిన ఆర్థికపరమైన చట్టపరమైన హక్కులు అమలు చేయాలని, ప్రతి జిల్లాకలెక్టర్ ఆఫీస్ లో, దివ్యాంగ ఉద్యోగులు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. దివ్యాంగ ఉద్యోగుల పి హెచ్ అలవెన్స్ 4000 చేసి ఆర్థికంగా తోడ్పాటు అందించాలని, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వాలు మారినంత మాత్రాన, ప్రభుత్వ సచివాలయ ఉద్యోగాలు ఎక్కడికి పోవన్న విషయాన్ని గ్రహించి అధైర్య పడవలసిన అవసరం లేదని, రాజీనామా చేసిన వాలంటీర్ల ప్లేసులలో కొంతమంది కావాలని, సృష్టిస్తున్న అపోహలను వీడి నూతనంగా ఏర్పాటైన ఎన్డీఏ కూటమికి మనమందరం సహకరిస్తూ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యపాత్ర పోషిం పోషించాలని వారు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గానికి నూతనంగా ఎమ్మెల్యేగా ఎంపికైన సవిత బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కార్యకర్తలు నాయకులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.చంద్రబాబు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని మంచి మెజార్టీతో గెలిపించాలని అలాగే కొత్త నాయకులకు అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా చేసిన ఘనతచంద్రబాబుకు దక్కుతుందని బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అలాగే పెను గొండ నియోజకవర్గం ఎనలేని కృషిచేసి అభివృద్ధిలో ప్రపంచ పటంలో నిలిపిన మహా నాయకుడని తిరుగులేని నాయకుడని అభివర్ణిస్తూ ఆంధ్ర రాష్ట్రానికి ఆయన సేవలు చాలా అవసరమని తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీని విజయ తీరాలకు చేర్చిన అపరచాణిక్యుడని చంద్రబాబు గురించి తెలియజేస్తూ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఆమెకు నూతనంగా ఎమ్మెల్యేగా ఎంపికైన తర్వాత నియోజకవర్గం నుంచి ఐదు మండలాల కార్యకర్తల విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి కూటమి పక్షానే ముస్లిం మైనార్టీలు- రాష్ట్ర మైనార్టీ టీడీపీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో ముస్లిం మైనార్టీలు టిడిపి కూటమిపక్షనే ఉన్నారని ఎన్నికలలో కనిపించిందని రాష్ట్ర మైనార్టీ టిడిపి విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ పాలనలో ముస్లింలకు ఒరిగిందేమీ లేదన్నారు. టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన రంజాన్ తోఫా దుల్హన్ తదితర పథకాలన్నీ రద్దు చేశారన్నారు. మసీదుల మరమ్మతులకు టిడిపి హయాంలో కోట్లు ఖర్చు పెట్టారన్నారు. అదే జగన్ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు అన్నారు. ఉన్నత విద్య చదివే ముస్లిం పిల్లలకు గతంలో ఆర్థిక సాయం అందించారని ఆయన పేర్కొన్నారు ఈ ఎన్నికలలో ముస్లిం మైనార్టీ మెజార్టీ ఓట్లన్నీ కూటమికే వేయడం జరిగిందన్నారు. పుట్టపర్తిలో 1.25 కోట్లు ఖర్చుపెట్టి టీడీపీ హయంలో షాది మహల్ నిర్మించారన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో చిన్నపాటి మరమ్మతులు చేయించి ప్రారంభించకపోవడం అన్యాయమన్నారు. ఈ విషయాలన్నీ మైనార్టీ సోదరులు గ్రహించారని అందుకే ఈ ఎన్నికలలో తమ ఓటుతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. కూటమి విజయానికి సహకరించిన ముస్లిం సోదరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిడిపివో అనురాధ ఆదేశాల మేరకు రజిత గోరంట్ల 1,4 మరియు కొత్త కాలనీలో గోరంట్ల సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. కమ్మవారి పల్లి, బూదిలి, పాలసముద్రం, మల్లాపల్లి, గంగంపల్లి, నర్సింపల్లి,వడిగేపల్లి, రెడ్డిచెరువుపల్లి పంచాయితీల్లోని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించి పర్యావరణ సమతుల్యత కాపాడాల్సిన బాధ్యత మన అందరిది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రజితతో పాటు మనోహరమ్మ, గంగరత్న, జ్యోతి, నాగజ్యోతి ,రేష్మా ,మంజుల,నాగమణి, భాను గాయిత్రి , నూర్జహాన్ మరియు బూదిలి పాలసముద్రం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల సెక్టార్ రెగ్యులర్ సూపర్వైజర్గా రజిత : సోమందేపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని గోరంట్ల మండలంలోని గోరంట్ల సెక్టార్ సూపర్వైజర్ సుశీల సౌభాగ్యవతి మే 31వ తేదిన పదవీవిరమణ చేశారు. కనుక సోమందేపల్లి సిడిపివో అనురాధ మరియు ఎసిడిపివో గీతాబాయి గోరంట్ల సెక్టార్ రెగ్యులర్ సూపర్వైజర్ గా అయ్యగారి రజిత ను నియమించారు.గోరంట్ల సెక్టార్ తో పాటుగా బూదిలి, పాలసముద్రం సెక్టార్లు మరియు పరిగి మండలంలోని మోదా సెక్టార్ లకు ఇంచార్జ్ గా నియమించారు.

ఇది ప్రజా విజయం.. వారికే అంకితం

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గం లో ప్రజలు ఇచ్చిన అఖండ విజయాన్ని ప్రజలకు అంకితం ఇస్తున్నామని ఇది ప్రజా విజయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం పుట్టపర్తి లోని సత్యమ్మ దేవాలయం వెళ్లి ఆమెతోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు .ప్రజల సమస్యలు పరిష్కరించి వారి మన్ననలను పొందాలని రత్నాకర్ సూచించారు.అక్కడ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు .అనంతరం ఆమె పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నా పట్ల నమ్మకంతో ప్రజలు తమ సొంత ఆడబిడ్డలా ఆదరించి అభిమానించి నన్ను గెలిపించినందుకు వారికి రుణపడి ఉంటామన్నారు. అలాగే మా మామయ్య నా భర్త సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.ప్రజా సేవ చేస్తూ వారి రుణాన్ని తీర్చుకుంటామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామని యువతకు ఉపాధి కల్పించే విధంగా కియో లాంటి పెద్ద పరిశ్రమ ను ఏర్పాటు చేయుడానికి కృషి చేస్తామన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలం దరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాపై నమ్మకం ఉంచి పల్లె కుటుంబానికి టికెట్ కేటాయించిన చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ప్రజలు ఇచ్చిన తీర్పు విలక్షణమైనది. మాజీ మంత్రి పల్లె

రాష్ట్ర ప్రజలు లక్షణమైన తీర్పు ఇచ్చారని రాక్షసిన పాలన అంతం చేయడానికి కంకణం కట్టుకుని టిడిపి పై నమ్మకంతో అఖండ మెజార్టీనిస్తూ గౌరవించారని పేర్కొన్నారు చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఓటుతో జగన్‌కు బుద్ధి చెప్పారన్నారు. ఉద్యోగస్తులు, నిరుద్యోగులు, అంగనవాడి, ఆశ వర్కర్లు ,వృద్ధులు వికలాంగులు , అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనను తిరస్కరించారన్నారు .ఐదేళ్ల పాలనలో నరకం అనుభవించామని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదేళ్లలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పైన అనేక కేసులు పెట్టారన్నారు. ముఖ్యంగా చంద్రబాబును దాదాపు రెండు నెలలపాటు జైల్లో ఉంచారని నిజాయితీ పరుడైన ఆయనను అంతగా వేధించడం ప్రజలు సహించలేకపోయారన్నారు . అందుకే అన్ని వర్గాల ప్రజలు ఓటుతో తగిన బుద్ధిచెప్పారని రాక్షస పాలనకు అంతం పలికారన్నారు. విద్యావంతురాలు యువతకు అవకాశం ఇవ్వాలన్న సంకల్పంతో అధిష్టానం పల్లె సింధూర రెడ్డికి టికెట్ ఇచ్చారన్నారు. అధిష్టానం నమ్మకాన్ని ప్రజల ఆశలను నెరవేర్చడానికి పల్లె సింధూర రెడ్డి కృషి చేస్తుందన్నారు.

నీట్‌లో ప్రతిభ కనబరిచిన గణేష్ నాయక్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో నివాసం ఉంటున్న వెంకటేష్ నాయక్, తులసి బాయి, ఇద్దరు ఉపాధ్యాయులు.ఆ దంపతుల కుమారుడు గణేష్ నాయక్ నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంక్ 24626 , క్యాటగిరి ర్యాంక్ 116 సాధించాడు. కుటుంబ సభ్యులు మిఠాయి తిని పిస్తూ అభినందనలు తెలిపారు. కుమార్తె జాహ్నవి, ఎం.బి.బి.ఎస్. ద్వితీయ సంవత్సరం ఎస్.వి. మెడికల్ కాలేజ్ తిరుపతిలో చదువుతున్నారని తల్లి దండ్రులు తెలిపారు. జాహ్నవి గణేష్ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఉన్నత చదువులు చదవగలుగుతున్నామని తల్లిదండ్రులకు కృతజ్ఞత తెలిపారు.

అనంత ఎంపీ అంబికాకు గోరంట్ల నాయకుల ఘన సన్మానం

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ (ఉమ్మడి కూటమి) పార్లమెంట్ అనంత పురంపార్లమెంటు ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా గోరంట్ల ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్పై బెల్లాలచెరువు చంద్ర ఆధ్వర్యంలో అంబికా లక్ష్మీ నారాయణ కి బెల్లాలచెరువు చంద్ర (రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్), షేక్ అజ్మతుల్లా(హిందూపురం పార్లమెంటు మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ). దేవరకొండ ఉమాశంకర్ ,మామిడికాయల హరిప్రసాద్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గట్టూరు గ్రామంలో బుధవారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామ కృష్ణ జన్మదినం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మిత్రులతో కలిసి మొక్కలు నాటారు. బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుట్టురు గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడంతో పాటు, మడకశిర ఆయుర్వేద హాస్పిటల్‌లో రోగులకు బ్రెడ్లు, పండ్లు ,మిత్రులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివరామకృష్ణ తో పాటు డా.శ్రావణి, డా.నాగరాజు నాయక్, వైద్య సిబ్బంది అయినా సుబ్రహ్మణ్యం, మురళి, బహుజన చైతన్య వేదిక బృందం న్యాయవాదులు నాగరాజు, శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-ముదిగుబ్బ : స్థానిక శాంతి ఆనంద్ స్కూల్ నందు జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల నందు ఎంఈఓ రమణప్ప మొక్కలు నాటి విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ అభివృద్ధి పైన అవగాహన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతి పరంగా మానవుడు అనేక తప్పిదాలు చేయడం వలన ప్రకృతి సమతుల్యత దెబ్బతింటున్నది అని దాని పర్యవసానంగా వేడి పెరిగిపోవడం, అకాల వర్షాలు పడడం, ప్రకృతి విపత్తులు జరగడం, వర్షాలు పడకపోవడం, అనేక జీవరాసులు నశించి పోవడం జరుగుతున్నది. కావున ప్రకృతిని కాపాడాలని కోరారు.అడవులకు నిప్పుపెట్టడం, చెట్లు నరికివేయడం మానుకోవాలని,ప్లాస్టిక్ వాడడం నిషేదించాలని కోరారు.చెరువులలో పూడిక తీసి నీటిని సంరక్షించడం, రైతులు పొలాలలో నీటిగుంతలు ఏర్పాటు చేసుకోవడం, గట్లపై చెట్లు పెంచుకొని నేలకోతను అరికట్టడం చేసుకోవాలని కోరారు. హెచ్ బీ.రాజశేఖర్, టీచర్, సుగుణమ్మ, లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

పచ్చని మొక్కలు పర్యావరణ పరిరక్షణ నిలయాలు

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సత్య జిల్లా లీడ్ బ్యాంకింగ్ మేనేజర్ ఏవి రమణ కుమార్ ఆధ్వర్యంలో గోరంట్ల ఐటీఐ కాలేజ్ లోనిర్వహించారు. ఎల్ డి ఎం మాట్లాడుతూ ప్రతి భారతీయుడు ప్రకృతి రక్షణ కోసం సమస్త జీవ రాశులకు ప్రాణవాయువు అందించడం కోసం ముమ్మరంగా చెట్లు నాటండి లేదంటే భూప్రళయము మరియు ప్రకృతివిధ్వంసము జరిగి సముద్రాలు అల్లకల్లోల మై ప్రపంచానికి పెనుముప్పు సంభవిస్తుందని తెలిపారు, కాలేజ్ ప్రిన్సిపాల్ శివప్ప నాయక్ మరియు కెనరా బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పర్యావరణ మీద అవగాహన కలిగి ఉండాలనీ తెలిపారు, ఈ కార్యక్రమంలో విడ్స్ ఎన్జీవో రాజశేఖర్, సిఎఫ్ఎల్ టెక్నికల్ ఆఫీసర్ విజయకుమార్ , సి ఎఫ్ ఎల్ క్లస్టర్ కోఆర్డినేటర్ శివ శంకర్ రెడ్డి , సి ఎఫ్ ఎల్ సీనియర్ కౌన్సిలర్ వీర మారుతి, గోరంట్ల సిఎఫ్ఎల్ సెంటర్ కౌన్సిలర్స్ శంకర్, హరికృష్ణ, చంద్రశేఖర్ మరియు గోరంట్ల కెనరా బ్యాంక్ సిబ్బంది , ఐటిఐ కాలేజ్ లెక్చరర్స్ శ్రీనివాసులు, రవీంద్ర పాల్గొన్నారు.